## క్లుప్తంగా

### కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా వీరభద్రం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కామేపల్లి: కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్మన్‌గా పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో చైర్మన్‌గా ఉన్న తీర్థాల చిదంబరరావుపై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రకటించడంతో ఆయన ముందుగానే రాజీనామా చేశారు. దీంతో గురువారం సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక పదవికి ఎన్నిక నిర్వహించగా 13 మంది డైరెక్టర్లకు 11 మంది హాజరయ్యారు. ఈ మేరకు తాళ్లగూడెంకు చెందిన డైరెక్టర్ పుచ్చకాయల వీరభద్రం మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సందీప్‌కుమార్ ప్రకటించి నియామక పత్రం అందజేశారు. కాగా, వీరభద్రంకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డైరెక్టర్లు, నాయకులు గింజల నర్సింహారెడ్డి, మేకల మల్లిబాబుయాదవ్, యలమద్ది నర్సింహారావు, నల్లమోతు లక్ష్మయ్య, రవి, రంగారావు, బానోత్ నర్సింహనాయక్, దొడ్డ వేణు, దేవండ్ల రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

### నోటు పుస్తకాలు, బ్యాగుల వితరణ



పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫౌండేషన్ సభ్యులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ వెలుగుమట్ల పాఠశాలలోని విద్యార్థులకు ఆశా జ్యోతి ఫౌండేషన్ (యూఎస్‌ఏ) సహకారంతో సుమారు రూ.30 వేల విలువైన నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులను ఫౌండేషన్ ఇండియా డైరెక్టర్ గంటా నందకుమార్ వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు, హెచ్‌ఎం తాల్లూరి అచ్చారావు, ఉపాధ్యాయులు మంగమ్మ, నిర్మలాకుమారి, చైర్మన్ ధనలక్ష్మి, వాసిరెడ్డి రామ్మోహన్‌రావు, దస్తగిరి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో ఉన్న రెండు మృతదేహాలకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఐదు రోజులుగా రెండు మృతదేహాలు మార్చురీలోనే ఉండగా వాటి కోసం ఎవ్వరూ రాకపోవటంతో పోలీసులు, ఆస్పత్రి సిబ్బంది ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వడంతో బల్లేపల్లి వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | కల్కి |
| వినోద | డార్లింగ్ |
| సాయిరాం | క్రైమ్‌రీల్ |
| శ్రీనివాస | భారతీయుడు 2 |

- ఖమ్మం గాంధీచౌక్

### ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 76 | బచ్చలికూర | 4 |
| వంకాయ | 30 | | 20 |
| బెండకాయ | 20 | పాలకూర | 3 |
| పచ్చిమిర్చి | 68 | | 20 |
| కాకర | 70 | చుక్కకూర | 3 |
| బోడ కాకర | 240 | | 20 |
| బీర | 38 | తోటకూర | 4 |
| దొండ | 30 | | 10 |
| పొట్లకాయ | 50 | గోంగూర | 4 |
| చిక్కుడు | 80 | | 20 |
| గోరుచిక్కుడు | 48 | మెంతికూర | 2 |
| క్యాబేజీ | 36 | | 20 |
| క్యాలీఫ్లవర్ | 40 | కొత్తిమీర | 1 |
| ఆలుగడ్డ | 40 | | 40 |
| చామగడ్డ | 44 | పుదీన | 1 |
| క్యారెట్ | 48 | | 30 |
| క్యాప్సికం | 70 | -ఖమ్మం వ్యవసాయం | |

# రైతు రుణమాఫీ సంబురాలు

- సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఖమ్మంరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న రాయల, నాయకులు



కూసుమంచి: క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి, నాయకులు



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో పువ్వాళ్ల, నాయకులు



ఖమ్మంఅర్బన్: అల్లీపురం రైతువేదికలో..

కూసుమంచి: ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతులకు రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ప్రభుత్వం లక్ష వరకు పంట రుణాలు మాఫీ చేసిన సందర్భంగా కూసుమంచిలోని రైతువేదికలో సంబురాల్లో ఎంపీ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసిందన్నారు. వ్యవసాయాన్ని పండుగలా చేసేలా ఈ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.

**ట్రాక్టర్లతో ర్యాలీ..**

రైతు రుణమాఫీ సంబురాల సందర్భంగా నాయకన్‌గూడెం టోల్‌ప్లాజా నుండి కూసుమంచిలోని రైతువేదిక వరకు రైతులు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించగా ఎంపీ రఘురామ్‌రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి స్వయంగా ట్రాక్టర్లు నడిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, వ్యవసాయశాఖ ఏడీఏ విజయచంద్ర, ఏఓ వాణి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, రామసహాయం వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గురవయ్య పాల్గొన్నారు.

**రుణమాఫీ చారిత్రాత్మకం: రాయల**

ఖమ్మంరూరల్: రుణమాఫీ నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. రుణమాఫీ సంబురాల్లో భాగంగా మద్దులపల్లి నుండి పొన్నేకల్‌లోని రైతువేదిక వరకు రైతులతో కలిసి నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న రాయల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, బండి జగదీష్, బచ్చలకూర నాగరాజు, మద్ది మల్లారెడ్డి, చింతమళ్ల రవికుమార్, బోడా వెంకన్న పాల్గొన్నారు.

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..**

ఖమ్మంవన్‌టౌన్: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటిల చిత్రపటాలకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్‌తో కలిసి క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, ముజాహిద్ హుస్సేన్, నాగరాజు, లక్ష్మణ్, హనుమంతరావు, పాషా, సూర్యనారాయణ, రవికుమార్, ప్రతిభారెడ్డి, జ్యోతి, భవాని, శ్రీను పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో సంబురాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు రైతులు చప్పట్లతో హర్షం ప్రకటించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏఓ అరుణకుమారి, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీటీసీ రేగూరి వాసవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మైశా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, సీతారాములు, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, కడియాల నరేష్, దండా నరసింహారావు, బోయిన వేణు, మల్లయ్య పాల్గొన్నారు. మండలంలోని మంగాపురంతండాలో రైతులు సీఎం, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకాలు చేశారు. సోము, సీతా, చిన్నా నాయక్, నరేష్, రాజా, శంకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని రఘునాథపాలెం సహకార సంఘంలో చైర్మన్ తాతా రఘురాం సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గుడిపుడి రామారావు, బానోత్ రామకోటి, బోయిన వెంకట నరసయ్య, రెంటాల ప్రసాద్, అల్లిక సీతయ్య, వెంకటేశ్వర్లు, నంద్యానాయక్, పందుల పాపారావు, ఉపేందర్ ఏన్నారు. అదేవిధంగా మండలంలోని చింతగుర్తిలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు, ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి, నాయకులు సీతారామయ్య, కొమరయ్య ఉన్నారు.

కామేపల్లి: మండలకేంద్రంలోని రైతువేదికలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం రైతువేదికలో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ మంగీలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, తహసీల్దార్ పి.వి రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి, టెక్నికల్ ఏఓ అరుణ, ఏఈఓలు బాలకృష్ణ, గణేష్, నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, జడల నగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని అల్లీపురం రైతువేదికలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, కార్పొరేటర్ రావూరి కరుణ, నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, ముప్పాళ బాలక్రిష్ణ పాల్గొన్నారు.



నేలకొండపల్లి: మంగాపురంలో..



రఘునాథపాలెం: చింతగుర్తిలో..



కామేపల్లిలో..



తిరుమలాయపాలెం: దమ్మాయిగూడెం రైతువేదికలో..

### ఆలయ రహదారి పరిశీలన..

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం గుట్టపైకి గతంలో రహదారి నిర్మాణం చేపట్టగా అది అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ మేరకు ఆ రహదారిని గురువారం అధికారులు పరిశీలించారు. రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానిక నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఆదేశాలతో రహదారిని పరిశీలించారు. పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి ఈమేరకు గుట్టపైకి డబుల్ రోడ్డు, ర్యాంపు నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈఈ వెంట డీఈఈలు వేణుగోపాల్, వంశీ, నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

### ఉద్యోగుల బదిలీలకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ కోసం వేచి ఉన్న ఉద్యోగులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల్లో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లకు బదిలీల కౌన్సెలింగ్ గురువారం కేఎంసీ కార్యాలయంలో నిర్వహించారు. కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించగా ఏడుగురు జూనియర్ అసిస్టెంట్‌లు, పదకొండు మంది బిల్ కలెక్టర్లు కౌన్సెలింగ్‌కు హాజరై ఆప్షన్లు నమోదు చేసుకున్నారు.

### తెలంగాణలో పూర్వ వైభవం

కామేపల్లి: తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. గురువారం తాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రతీకార్యకర్త గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కష్టపడి చేయాలన్నారు. నాయకులు కొండబాల కరుణాకర్, అప్పారావు, కృష్ణప్రసాద్, కర్నాటి అశ్వని కుమార్, కొమ్ము రామారావు, ఎర్రబోయిన ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీడీ డబ్బులు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: గొర్రెల పంపిణీ పథకంలో డీడీ డబ్బులు చెల్లించిన వారికి వెంటనే తిరిగి ఇవ్వాలని, రెండో జాబితాలోని ప్రతీ ఒక్కరికి రూ.2 లక్షల నగదు బదిలీ చేయాలని కోరుతూ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ రమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ జిల్లా తుశాకుల లింగయ్య మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించకుండా వెటర్నరీ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, డీడీ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరుతూ లెటర్లు పెట్టినా అధికారుల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఎన్నికల హామీ ప్రకారం రూ. 2లక్షలు యాదవ, కురమల అకౌంట్లోకి బదిలీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు, నాయకులు బట్టా కోటేశ్వరరావు, తెల్లబోయిన నవీన్, సత్తి మోహన్‌రావు, చింతల నాగరాజు, బట్టా వీరయ్య, తెల్లబోయిన శ్రీను, బట్టా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కామేపల్లి: ముదిరాజ్‌లకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యాన గురువారం తహసీల్ ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు, కుంటలు, మత్స్య సంపదపై కుల వృత్తుల వారికి మాత్రమే హక్కులు కల్పించాలని, ఇతర కులాలకు హక్కులను కల్పించొద్దన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలన్నారు. ముదిరాజ్ కులస్తులను బీసీ–డీ నుంచి బీసీ-ఏకి మార్చాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధముగా పంపిణీ చేపట్టాలని లేదంటే సమానమైన నగదును సొసైటీలకు అందించాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, ఉపాధ్యక్షులు నార్ల మల్సూర్, రామనాథం, కార్యదర్శి నర్ల శేషయ్య, మండలాధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొమ్ము నాగేశ్వరరావు, నాయకులు కోటయ్య, రమేష్, నరేష్, శ్రీనివాసరావు, సాంబశివరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకుల పంపిణీ



విద్యార్థులతో సేవా సమితి ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కరుణగిరి జ్యోతి నివాస్ ఆశ్రమం అంధ, మూగ, చెవిటి విద్యార్థులకు గురువారం శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో బియ్యం, నిత్యావసరాలు, పండ్లు, స్వీట్లు వంటివి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, చెరుకూరి రాజ్యలక్ష్మీ, దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, పల్లా లింగయ్య, లక్ష్మణ్ గుప్తా, అశోక్, సూర్యనారాయణ, సాయికుమార్, నరసింహారావు, వెంకటరమణ, మల్లేశం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ సంబురాలు



ఊరేగింపుగా వెళ్తున్న గిరిజనులు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాలో గురువారం తీజ్ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో, డప్పు, వాయిద్యాలతో గోధుమ బుట్టలను ఊరేగించారు. నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, గిరిజన సంఘం ప్రతినిధులు తేజావత్ గిరి, తేజావత్ కోటేశ్వరరావు, భూక్యా చీనా నాయక్, నరేష్, భూక్యా సీత్లా తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల రైల్వేపాస్ రాయితీపై వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఐజేయూ నాయకులు

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతిపత్రాన్ని అందజేశారు. కోవిడ్‌కు ముందు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రైల్వేఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రైల్వే చార్జీలో రాయితీని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నగర అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటిన అధికారులు

నేలకొండపల్లి: పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా భావించాలని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రస్టీస్ ఎండీ నామ కృష్ణయ్య తెలిపారు. మండలంలోని రాజేశ్వరపురం వద్ద ఉన్న మధుకాన్ ఇండస్ట్రీస్‌లో గురువారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాక ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రావు, ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



డ్రెయినేజీని పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: త్వరలోనే సమస్యలను పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ ఆదేశించారు. నగరంలోని 58వ డివిజన్‌లోని రాపర్తినగర్ –2, విద్యానగర్, గాయత్రి నగర్, బీసీ కాలనీ ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు, డ్రెయినేజీ వ్యవస్థ లేని కారణంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి దోమలతో ఇబ్బందులు ఉన్నాయని స్థానికులు వాపోయారు. విద్యానగర్‌లో రాకపోకలకు చాలా ఇబ్బందులు గురవుతున్నామని డ్రెయినేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, ఎస్సై షేక్ బాబు, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, నల్లమల వేణు, సింహారెడ్డి, ఉపేందర్ రెడ్డి, బోడ వీరన్న, పొట్ల వెంకట్, ఎ.ప్రభాకర్, ఎలమద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'తప్పులు బయటపడుతుండడంతోనే ఆరోపణలు'

తిరుమలాయపాలెం: మండలంలోని ఎర్రగడ్డ గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి బయటపడుతుండడంతో తమపై మాజీ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకుడు పోలెపొంగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీపీలో జరిగిన అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో తట్టుకోలేక మాజీ సర్పంచ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టేకుమట్ల బాబురావు, మేడ వెంకన్న, సోమనపల్లి వీరభద్రం, సోమనపల్లి నరేష్, ఘంటా క్రాంతి, పోలేపొంగు ప్రసాద్, ప్రభాకర్, అన్వేస్, బొడ్డుపల్లి కుమారి, నిరోషా పాల్గొన్నారు.

## పూలతో సాయి మాలధారుల ఊరేగింపు



పూలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



శ్రీ కృష్ణసాయి ఆశ్రమంలో దత్త హోమం ..

ఖమ్మంగాంధీచౌక్: గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా గురువారం నగరంలోని సాయి మాలధరించిన భక్తులు వివిధ రకాల పూలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్‌లో ఉన్న శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో సాయినాథుడికి పూలతో అభిషేకం చేశారు. పల్లకి సేవ, హారతులు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని హర్కారా బావి రోడ్ రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో సాయినాథున్ని చందనంతో అభిషేకం చేశారు. అనంతరం దత్త హోమం, బాబా వారికి మూలమంత్ర హోమం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ లగడపాటి రామారావు, కార్యదర్శి సిద్దంశెట్టి నాగమణి, కేతుపల్లి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.